# 13

# చింతింపకుండుటకు గల మూడు కారణాలు

## (మత్తయి 6:25-34)

ప్రస్తుత ప్రపంచం కోసం కొండమీది ప్రసంగంలోని ఏదైనా భాగం వ్రాయబడియుందంటే అది మత్తయి 6:19–34. యింతకు ముందు పాఠములో ఈ వాక్య భాగములోని మొదటి భాగాన్ని చూశాము. మనము స్వార్థపూరితులమై ఉండకూడదని మనము ఈ భూమి మీద విస్తారముగా ధనమును కూర్చుకొనకూడదని మరియు ప్రాముఖ్యమైన వాటిని గుర్తించి వాటియెడల మంచి దృష్టిని కలిగియుండాలని మనం నేర్చుకున్నాం. 19 నుండి 24 వచనాలను అధ్యయనం చేసిన తరువాత ఈ లోక విషయాలు గాక దేవుని అనుసరించాలని మీరు నిశ్చయించుకుని ఉండియుంటారు. అదే అయితే మీరు అభినందించబడతారు. యిలా చేసినందువలననే మీ హృదయంనుండి లోకాశలు బయటకు పోవు. మీరు ఈ భూమిమీద ధనమును కూర్చుకొనకపోయినా, ఈ లోక విషయములను గురించి మీరు చింతిస్తున్నారా? అదే అయితే, మీ మనసు దేవుని మీద గాక యింకనూ లోక విషయాలపైనే కేంద్రీకృతమైయుంది. డి. మార్టిన్ లాయిడ్ జోన్స్ యిలా వ్రాస్తున్నాడు,

> కొంతమంది ఈ లౌకిక సిరికి దాసులై దానిచేతనే నడిపించబడుతూ దానిని యింకనూ కూడబెట్టుకుందామనుకుంటారు. మరికొంత మంది వారిచేత మరల్చబడుతూ వారి గురించి చింతిస్తూ ఉంటారు. ... కాని దేవుని ప్రకారం ప్రాథమికంగా యివి రెండూ ఒకే సమస్యను తెలియజేస్తున్నాయి. అది, ఈ లోకపు విషయాలను, ఈ జీవనపు తత్వముతో మనకున్న సంబంధం తెలియజేస్తున్నాయి.[1]

6వ అధ్యాయం చివరి భాగంలో (25–34 వచనాలు), ప్రభువు ఎంత వ్యాకులత అన్న సమస్య గురించి చర్చిస్తున్నారు. ఈ వాక్య భాగమును అన్వయనం చేస్తూ, "చింతింపకుండుటకు గల ఏడు కారణాలను" నేను కనుగొన్నాను. ఈ పాఠములో మూడు కారణాలను, నాల్గు కారణాలను తరువాత పాఠములోను నేర్చుకొబోతున్నాం. ఏడూ ఒక్కసారి ఒకేలా అన్పిస్తుంటాయి. కొన్ని కారణాలు క్రితం చెప్పిన వాటి వివరణలాగానే ఉంటాయి కాని ప్రతిదీ మరి ముఖ్యమైనది.

### చింతించుట తగదు (6:25, 31, 34)

**నిషేదము**

ప్రభుని శిష్యులముగా మనకు చింతించుట *క్షమింపశక్యము* కానిది. మనకు కనిపిస్తున్న మొదటి కారణం యిదే – "అందువలన ... చింతింపకుడి" (25ఎ వచనం); "... చింతింపకుడి" (31ఎ వచనం); "... చింతింపకుడి" (34ఎ వచనం) అని ప్రభువు చెప్తున్నారు. దీన్ని మనం అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి యిది సలహా కాదు. యిది అభిప్రాయం కూడ కాదు. యిది ప్రభువు యిచ్చిన ఆజ్ఞ. ప్రసంగం చివరిలో "ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయని ప్రతివాడు ఇసుక మీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును"

(7:26) అని యేసు చెప్పారు. యేసుని శిష్యులగుటకు యిష్టపడగోరువారికి చింతింపకుడి అని యేసే చెబుతున్న మాటలే చక్కని కారణము యేసుని అనుసరిస్తున్నవారికి చింతించడం క్షమింపశక్యము కానిదని మరియొకసారి తెలియజేస్తున్నాను.

చింతించుట దేవుని పిల్లలకు యుక్తము కాదన్న విషయం మొదటి కారణం. "అందువలన నేను మీతో చెప్తున్నదేమనగా ... చింతించకుడి" అన్న మాటలతో మన వాక్యభాగం మొదలవుతుంది. ఎందువలన? ఏ కారణం చేత? ఎందువలన అంటే 19 నుండి 24 వచనాలలో యేసు చెప్పిన మాటలవలన! భూమి మీద మనకొరకు ధనమును కూర్చుకొనకూడదని మనం నిర్ణయించుకున్న తరువాత, ధనమునకు దాసులైయుండకూడదని నిశ్చయించుకున్న తరువాత యిప్పుడు ఈ కారణం చేత వాటినిబట్టి మన జీవితం గురించి చింతించడం మనకు యుక్తమైనది కాదు.

**స్పష్టం చేయుట**

చింతించకుడి అని ప్రభువు మనలను ఆజ్ఞాపించినప్పుడు ఆయన మాటలలోని ఆయన ఉద్దేశాన్ని నేను స్పష్టం చేస్తాను. ఈ వాక్యభాగాన్ని ఆధారం చేసుకుని క్రైస్తవులెవ్వరూ తమ భవిష్యత్తు గురించి ఆలోచించకూడదని ప్రభువు సందేశమిస్తున్నారని కొంతమంది చెబుతారు. "భవిష్యత్ అవసరాల కొరకు దేన్నయినా మనం కూర్చుకొన్నట్టయితే మనం విశ్వాసం ద్వారా జీవించడం లేదు" అని అర్థం. అలాగే మన విషయాలను దేవుని హస్తాలకు అప్పగించలేకపోతున్నామని అర్థం అని వారు చెబుతారు. వారు యిటువంటి ఆలోచనకు రావడానికి ఒక కారణం KJVలో మత్తయి 6:25-34 వాక్య భాగములో "ఏమీ ఆలోచించకు" (25, 31 వచనాలు; 34 వచనం చూడు) అన్న ముగింపు. 1611వ సంవత్సరంలో KJV బైబిలు వాడుకలోకి తేబడినప్పుడు "ప్రాచీన ఇంగ్లీష్ భాషలో 'ఆలోచన' అంటే చింతించడం లేక విచారించుట[2] అని అర్థం."

యేసు చింతను గురించిన నిషేదపు ఆజ్ఞ, బాధ్యతాయుతమైన అక్కర, మన మరియు యితరుల న్యాయ యుక్తమైన అవసరతలను గురించిన చింతన నిషేదించుటలేదు. మనము కష్టించి పని చేయాలని (2 థెస్సలొనీకయులకు 3:10) బైబిలు బోధిస్తున్నది. మన మీద ఆధారపడినవారిని పోషించడం మన బాధ్యతని (1 తిమోతి 5:8) వాక్యం బోధిస్తుంది.[3] చీమ తన భవిష్యత్తు కొరకు ఆహారాన్ని కూర్చుకుంటుందని పాత నిబంధనలో సొలొమోను చీమను పొగిడాడు (సామెతలు 6:6-8). ఏ ప్రణాళిక లేకుండా గోపురమును కట్టనారంభించిన బుద్ధిహీనుని గురించి యేసు క్రొత్త నిబంధనలో తెలియజేస్తున్నారు (లూకా 14:28-30).

భవిష్యత్తు ప్రణాళికను, ముందు చూపును యేసు ఖండించకపోయినట్టయితే మరి దేనిని ఆయన ఖండిస్తున్నట్లు? "భవిష్యత్తు గురించిన ఆందోళన, విచారము. భయం, మన జీవితంలోనుండి ఆనందాన్ని తీసివేసే చింతను ఆయన ఖండిస్తున్నాడు."[4] AB అన్న బైబిలు మత్తయి 6:25 వాక్య భాగంలో "విచారపడుట మానండి" అన్న మాటను చూస్తాం.

"చింతించుట" అన్న (*merimnao*) మాటకు గల గ్రీకు పదం (*merizo*)[5] అను పదంనుండి వచ్చింది. ఈ పదమునకు "విభిన్న దిశలలో లాగుట"[6] అని అర్థం. చింత కూడ మన మనసును అటూ, యిటూ లాగివేస్తుంది. ప్రభువు తనకు ఆశ్రయమిచ్చిన మార్తతో ఈ పదాన్నే వాడారు, "మార్తా, మార్తా నీవనేకమైన పనులను గురించి *విచారము* కలిగి

తొందరపడుచున్నావు" (లూకా 10:41; నొక్కి చెప్పింది నాది). యేసు కొరకు, ఆయన శిష్యుల కొరకు భోజనము సిద్ధపర్చుట కొరకు మార్తా యొక్క మనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తుంది. ఆమె మనసు ఎలా ఉంటుందో నేను ఆలోచించగలను: "యేసు మాటలు వినాలి … కాని వంట *ఎవరు చేస్తారు?* … యేసు యిప్పుడు ఏం చెబుతున్నారో? … మరియ వచ్చి నాకు సహాయం చేయవచ్చు గదా! … అయ్యో మంట ఆరిపోతుందే! …" ఆలోచించడానికి, చింతించడానికి మధ్య తేడా ఉంది. మనం నిజాయితీగా ఆలోచిస్తే, మనదీ యిదే పరిస్థితి. మార్తా వలెనే మనం కూడా "అనేకమైన పనుల గురించి విచారపడుతున్నాము."

దేవుని పిల్లలముగా మనమీ తీవ్రతలనుండి తప్పుకోవాలి. ఒకవైపు, ఏ మాత్రం పట్టింపు లేని వారముగా మనముండకూడదు. మరోవైపు మన జీవితం గురించి తీవ్రంగా *చింతింపకూడదు.* యిది కొంచెం కష్టమే కాని దేవుడ్ని తమ తండ్రిగా చెప్పుకునేవారికి చింతించడం యుక్తముగా అనిపించదు.

### చింతించడం అసంబద్ధము! (6:25, 26, 28-30)

మనం చింతింపకుండుటకు గల రెండవ కారణం మొదటి దానివలెనే ఉంటంది. యిది దానికి సంబంధించినదే. ఇది *అసంబద్ధత.* దేవుని పిల్లలముగా చింతించడం మనకు అసంగతమైనది. మన వాక్య భాగములో కొంచెం ముందుకు వెళ్ళదాము. చింతింపకూడదని ప్రభవు చెప్పిన తరువాత, మనం దేని విషయంలో చింతింపకూడదో కొన్ని విషయాలను ఆయన ప్రస్తావిస్తున్నారు. "ఏమి తిందుమో, ఏమి త్రాగుతుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి" (25ఎ వచనం).

ఈ వాక్యభాగములో చెప్పబడిన "ప్రాణము" (*psuche*) అను మాట శారీరిక భౌతిక ప్రాణమును సూచిస్తుంది.[7] ఈ జీవితం మనం ఏమి తింటున్నామో ఏమి త్రాగతున్నామో అన్న వాటిపై ఆధారపడి పోషించబడుతుంది. అదేవిధంగా, మనము ఏమి ధరించుకున్నామో దానిని బట్టి మన దేహం వేడిమిగా ఉంటుంది. ఆహారం, నీరు, గుడ్డ, ఈ మూడు ప్రాథమిక అవసరతలు. యిది బాగా సమృద్ధిగా దొరికే ప్రాంతాల్లో వీటికి అంత ప్రాధాన్యత ఉండదు. ప్రంచంలోని కొన్ని ప్రాంతాల్లో కూడు, గుడ్డ, నీటికి ఎంతో ప్రాధాన్యత నిచ్చి వీటిపై కొన్ని వేల పుస్తకాలను ప్రచురించడం చూస్తున్నాం.

మన జీవితం, దేహం గురించి మనమెందుకు చింతింపకూడదు? ఈ ప్రశ్నకు ఒక ప్రశ్నతో సమాధానంతో యిచ్చారు. (మన వాక్య భాగాన్ని గమనించండి, ప్రభువు తన శ్రోతల మనసులకు పని కల్పించాలని, వారు ఆలోచించాలని ఎన్నో ప్రశ్నలను వేశారు.) "ఆహారము కంటె ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా?" (25బి వచనం) అని ప్రభువు ప్రశ్నిస్తున్నారు. అడుగబడిన ప్రశ్నలోని వివాదమును పరిశీలించుటకు ముందు "వాక్య అంతరంగాన్ని మనం పరిశీలించాలి" మనిషిని ఎవరు సృష్టించారు? అతడికి దేహమును యిచ్చింది ఎవరు? దేవుడు. ఆ దేహములో ప్రాణాన్ని పోసింది ఎవరు? దేవుడు. వివాదములోని తార్కికము యిదే – ఒకవేళ దేవుడు మీకు దేహమును, అందులో ప్రాణమును ఆయన యిస్తే వాటిని పోషించే బాధ్యత కూడ ఆయన తీసుకోడా? (తార్కిక వాదపరంగా దీనిని గొప్ప దానినుండి చిన్నదానికి అని అంటారు.)

**ఆహారము గురించి చింత ఎందుకు?**

ఈ ప్రశ్న అడగిన తరువాత ప్రభువు తన ఆలోచనలను ఆహారం మరియు దుస్తుల వైపు మళ్ళించారు. మొదటిగా ఆహారం గురించి ప్రస్తావిస్తున్నారు. ఆకాశ పక్షులను చూచుడి: "అవి విత్తవు కోయవు కోట్లలో కూర్చుకొనవు. అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు" (26ఎ వచనం). కొండమీది ప్రసంగం బహిరంగ ప్రదేశంలో చేయ బడింది, కాబట్టి పక్షులను గురించి ఆయన చెబుతూ వాటని చూపుతూ ఆయన ఈ మాటలు చెప్పి ఉంటారని నేను ఊహించగలను. తన తలపైగా ఎగురుతున్న పక్షులను చూపిస్తూ, "ఆకాశ పక్షులను చూడుడి" అని చెప్పే ఉంటారు. "చూడుడి" (*emblepo*[8]) అన్న మాటకు "ఆసక్తిగా చూచుట" అని అర్థం. తన శిష్యులు ఆకాశ పక్షుల వైపు ఆసక్తిగా చూసి వాటినుండి నేర్చుకోవాలని ప్రభువు వారినుండి ఆశించారు.[9]

పక్షులనుండి మనం ఏం నేర్చుకుంటాము? "అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు" (26 వచనం) అని యేసు నేర్పిస్తున్నారు. మనం విత్తకుండా, పంటను కోయకుండా, కొట్లలో కూర్చుకొనకుండమని ప్రభువు బోధిస్తున్నారా? మన జీవనము కొరకు మనము ప్రయాసపడనక్కరలేదని ఆయన ఉద్దేశమా? కానే కాదు. పక్షులు ఎంతగానో శ్రమిస్తాయి. పక్షులు నోళ్ళు తెరచుకొని కొమ్మల మీద పడుకుని దేవుడు వాటి కొరకు పురుగులను, కీటకాలను గింజలను అందిస్తాడని అవి ఎదురు చూస్తూ కూర్చొనవు. అలాకాక దేవుడు వాటి కొరకు ఉద్దేశించిన పనిని అవి నిర్వర్తిస్తాయి. ఆహారం కొరకు నిరంతరం తిరుగుతూనే ఉంటాయి. కొన్ని రకాల పక్షులు పురుగుల కోసం తమ శక్తినంత వెచ్చిస్తాయి. అయితే ఏ అర్థంలో దేవుడు వాటిని పోషిస్తున్నాడు? అవి జీవించడానికి కావలసినవాటిని దేవుడు ఈ ప్రకృతిలో ఉంచాడు.

పక్షులు ఎప్పుడూ ఏదో ఒక పనిలో ఉంటూనే ఉంటాయి కాని అవి ఆందోళన చెందవు. ప్రభువు *పనిచేయవద్దనడం* లేదు; *ఆందోళన* పడవద్దంటున్నాడు.[10] ఒక పక్షి ఒక తీగ మీద కూర్చుని తన ఆహారం కోసం చింతపడుతుంటే ఎలా ఉంటుందాయని ఆలోచించుటకు ప్రయత్నించాను: "అయ్యో, నాకు తరువాత ఆహారం ఎక్కడినుండి వస్తుంది? ఒకవేళ నాకు సరిపడే ఆహారం లేకపోతే నేను కృశించిపోతాను.[11] ఈ చలికి నేను గడ్డకట్టిపోతాను. తరువాత చచ్చిపోతాను. ఒకవేళ తినడానికి నాకు ఏదో ఒకటి దొరికినా, అది నాకు సరిపడకపోతే నాకు కడుపు నొప్పివస్తుంది. తరువాత అలాగయినా చచ్చిపోతాను! అయ్యో ఎంత శ్రమ!" వెంటనే ఈ ఆలోచన విరమించాను. పక్షికి యిలాంటి ఆలోచనలు రానే రావు. కాని మనిషికి యిలాంటి ఆలోచనలు తప్పనిసరిగా వస్తాయి కదూ? "చిన్న కీటకంనుండి అడవిలోని భారీ మృగం వరకూ దేవుడు చేసిన సృష్టియంతటలోనూ మానవుడు ఒక్కడే ఈ భూమిలో తన మనుగడసాగించడానికి ఎంతగానో ఆందోళన చెందేది" అని బర్టన్ కాఫ్‌మేన్ తెలియజేస్తున్నాడు.[12]

పక్షులు దేవునికి ప్రాముఖ్యమైనవి. దేవుని ఆజ్ఞ లేకుండా అవి నేలను పడిపోవని ప్రభువు మరో చోట స్పష్టం చేశారు (మత్తయి 10:29 చూడు). దీన్ని అర్థంచేసుకున్న తరువాత: "మీరు వాటికంటే శ్రేష్ఠులు కారా?" (6:26బి) అన్న ప్రభుని మాటలను గమనించండి. ప్రభుని యొక్క వాదము యిప్పుడు దిగువనుండి పైకి వెళుతుంది: దేవుడు చిన్నవాటి గురించి, అల్పమైన వాటి (పక్షులు) గురించి శ్రద్ధ తీసుకుని పోషిస్తుండగా, అంతకంటే శ్రేష్ఠమైన

(మనుష్యులు) వారి గురించి ఆయన శ్రద్ధ తీసుకొనడా? బహుశా ఈ చిన్న పద్యాన్ని మీరు వినేయుంటారు:

> రాబిన్ పిచ్చుకతో యిలా అన్నాడు:
> "నాకో విషయం తెలుసుకోవాలని ఉంది
> ఈ మనుష్యులు ఆందోళన పడుతూ
> ఎందుకని అటు యిటూ తిరుగుతున్నారు."
>
> పిచ్చుక రాబిన్‌తో యిలా అంది:
> "నా మంచి స్నేహితుడా, నిన్ను, నన్ను
> పోషించే మన పరలోక తండ్రి
> వారికి లేదేమో!"[13]

ఈ పద్యములోని వేదాంతం వందకు వంద శాతం ఉద్దేశించినట్టు ఉందని నేను ఒప్పుకోవడం లేదు. *వారి* (పక్షుల) పరలోక తండ్రి అని మన వాక్యం చెప్పుట లేదు గాని, "*మీ* పరలోకపు తండ్రి" అని చెప్తుంది. మీరు దేవుని *కుమారులు* అయితే, పక్షులు ఆయన సృష్టి. *ఇదేమో* గాకుండా పద్యంలోని సందేశం న్యాయమైనది: దేవుడు తన సృష్టి గురించి శ్రద్ధ తీసుకుంటుంటే "*మనుష్యులు:* ఆందోళన పడుతూ మూర్ఖముగా అటు యిటు తిరుగుతున్నారు"!

**దుస్తుల గురించి చింత ఎందుకు?**

28 మరియు 29 వచనాలలో ప్రభువు తిరిగి దుస్తుల గురించి తెలియజేస్తున్నారు. కొంత పరిశీలన తరువాత ప్రభువు ఈ ప్రశ్న వేస్తున్నారు: "వస్త్రములను గురించి మీరు చింతింపనేల? అడవి పువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు" (28 వచనం). యేసు తిరిగి తన చూపుడు వ్రేలును కొండ క్రిందనున్న గడ్డి పువ్వుల వైపు చూపిస్తున్న విషయాన్ని మనం ఊహించవచ్చు, "చూడుడి" (*katamanthano*[14]) అన్న పదమునకు "పరిశీలించి చూడడం, గమనించడం" అని అర్థం.[15]

అడవి పువ్వు (ఇంగ్లీషులో లిల్లీ పుష్పము) అనగానే బూర రూపములోన్ను పెద్ద పువ్వులు గుర్తుకు వస్తున్నాయి. యేసు ఈ లిల్లీ పుష్పముల గురించి మాట్లాడుట లేదు. "బయలునందలి లిల్లీల" గురించి ఆయన మాట్లాడుతున్నారు. 30వ వచనంలో ఆయన ఈ పుష్పములను అడవి గడ్డికి సంబంధించి వాడుతున్నారు. బహుశ యేసుని మనసులో పచ్చికలో పెరిగే గడ్డి పువ్వులు ఉండి ఉంటాయి. ఒకవేళ ఆయన ఏదైనా ప్రత్యేక పువ్వు గురించి మాట్లాడుతున్నట్లయితే ఆ పువ్వు ఏమిటో మనకు తెలియదు. సొలొమోను ధరించిన రాజరికపు వస్త్రములను తన శ్రోతలకు జ్ఞప్తికి వచ్చేలా ప్రభువు ఊదా రంగు పుష్పము గురించి ఉదహరించారని కొంతమంది అభిప్రాయపడుతుంటారు. ఏ జాతి పుష్పము అన్న విషయం ప్రస్తుతం పచ్చికలో అలంకరించబడినట్లుగానున్న గడ్డి పువ్వులను మీరు చూసేవుంటారు.

ఈ పువ్వులను గమనించి వాటినుండే నేర్చుకోమని యేసు చెప్తున్నారు: "గడ్డిలోని లిల్లీ పువ్వులు ఎలా నెదుగుతున్నాయో చూడండి. అవి కష్టపడవు, ఒడకవు" (KJV ). కష్టపడుటను ప్రభువు వద్దనడంలేదని మరోసారి తలియజేస్తున్నాను. పచ్చికలోని గడ్డి పూలు దేవుడు తమకు అప్పగించిన పనిని అవి నిర్వర్తిస్తాయి. అవి భూమినుండి లవణాలను, సారమును తీసుకుని

ఆకులకు మొగ్గలకు అందజేస్తున్నాయి. అవి కొండ ప్రక్కనే కూర్చుని నాకు సరిపడా లవణాల, సారము లభిస్తుందా, అవి నాకు సరిపోతాయా లేదా నేను పెరికివేయబడతానా అని అవి చింతిస్తూ కూర్చొనవు.

"అయనను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదాని వలనైనను అలంకరింపబడలేదు" (29 వచనం) అని యేసు అంటూన్నారు. యూదుని లెక్క ప్రకారం, సొలొమోను వైభవం కంటే ఈ భూమి మీద ఏవైభవము గొప్పది కాదు.[16] కానీ, సొలొమోను తన వైభవము అంతా "ఈ పువ్వులో ఒక్కదానివలెనూ పోల్చతగదు" (KJV ). ఈ వాక్యమును చదువుతుండగా, టెక్సాస్ నగర హైవే ప్రక్కన ఉండే "బ్లూబానెట్స్" మరియు ఓక్లహోమా దారివెంబడి ఉన్న "ఇండియన్ పెయింట్ బ్రషెశ్" అన్న గడ్డి పువ్వులు నా మదికి వచ్చాయి. ఒక చక్కని భూభాగంలో అమర్చి తీర్చిదిద్దినట్లున్న గడ్డి పువ్వుల భూ భాగాన్ని చూస్తే ప్రభువు మాట్లాడుతున్న విషయం మీకు బోధపడుతుంది.

ఇప్పుడు ప్రభువు తగిన ముక్తాయింపును యిస్తున్నారు: "నేడుండి రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయును గదా!" (30 వచనం). "యెరూషలేము ప్రాంత దేశములో అప్పటికే ఎంతో కాలం క్రితం చెట్లను నరికి వేశారు."[17] కాబట్టి అక్కడి ప్రజలు ఇంధనంగా ఎండు గడ్డిని యితర చెత్తను వినియోగించేవారు.

వంట చెరకును "పొయ్యిలోకి" (KJV) ఎందుకు వేసేవారో నా చిన్నతనంలో అర్థమయ్యేది కాదు. నేను ఎదిగే కొద్ది వంటగదిలోని పొయ్యిలో కట్టెలతోవంట చేయడం అనేక ఇళ్ళలో చూశాను కానీ వంట చెరకును పొయ్యిలో వేసి మండించడం ఎక్కడా చూడలేదు. నేను ఎదిగిన తరువాత ఓక్లహోమా లోని తహ్లేకా అను ఇండియనుల గ్రామాన్ని దర్శించాను. తూర్పు అమెరికా ప్రాంతములోని చెరోకీ ఇండియనులు ఒకప్పుడు ఈ ప్రాంతంలో నివసించేవారు. అక్కడి పరిస్థితులు అప్పటి వారి జీవనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వంట వండుటకు ఉపయోగించే పెద్ద మట్టి పొయ్యిలను మేమక్కడ చూశము. అప్పటి కాలంలో కాలిపోయే పదార్థములను అందులో వేసి మండించిన తరువాత అది యింకా వేడిగానే ఉండగానే దానిని తీసి యుంచేవారు. ఆ పొయ్యి మీద వంటను చేసేవారు పొయ్యిలోనూ, దాని గోడలు అంచుల వైపున్న వేడిమితో వంటచేసేవారు. యిటువంటి విధానాన్నే పాలస్తీనాలోనూ యిదివరకు ఉపయోగించేవారు.

ఇక్కడ కూడ యేసు వాదము చిన్న ప్రతిపాదననుండి పెద్ద దానివరకు ఉంది. ఈ భూమిని నేడు ఉండి రేపు మంటల్లో వేయబడే గడ్డితో దేవుడు కప్పితే [దిగువ] అంతకంటే శ్రేష్ఠులైన మీకు దేవుడు వస్త్రములను దయచేయలేడా [ఎగువ]? కాబట్టి చింతించడం దేవుని పిల్లలముగా మనకు పరస్పర వైరుధ్యం అన్న సత్యాన్ని ప్రభువు తెలియజేస్తున్నారు.

## చింతించుట వ్యర్థము (6:27)

### నిష్ఫలము

చింతింపకుండుటకు గల మూడవ కారణము మనకు 27వ వచనములో కనబడుతుంది: మనకున్న కారణము చింతించుట *వ్యర్థము.* 27వ వచనంలో ప్రభువు మరో ప్రశ్నను

సంధిస్తున్నారు: "మీలోనెవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?" "ఆలోచించుట ద్వారా ఎవరు తన ఎత్తును మూరెడెక్కువ చేసుకుంటారు?" అని KJVలో యియ్యబడింది. KJV బైబిలులో గ్రీకు తర్జుమా యొక్క పదముల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాని ఈ వచనంలోని పదములను ఉపమానరీతిగా తీసుకొనవచ్చును. ఈ విధంగా 27వ వచనంలోని "ఎత్తును మూరెడెక్కువ చేసికొనగలడు అను మాట నిజానికి దేహానికి సంబంధించిన కొలత కాదు" అని ఒకరు చెప్తున్నారు.[18] ఇది జీవిత కొలత అయినా లేదా దేహము యొక్క కొలత అయినా ప్రభువు చెప్తున్న విషయం మాత్రం స్పష్టం చేయబడింది. ఈ రెండు విషయాలలోనూ చింత మనకు ఎటువంటి ఉపకారం చేయదు. ఇది మన ఎత్తును పెంచలేదు, మన ఆయుష్షును పొడిగించలేదు.

కాని, ఒక వ్యక్తి తన ఆరోగ్యం గురించి ఆందోళన చెంది, "ఆరోగ్యకర ఆహారాన్ని తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే ఖచ్చితంగా అతడు తన ఆయుష్షును పెంచుకుంటాడు గదా!" అని ఒకరు వాదించవచ్చు.[19] ఆరోగ్యకర జీవన విధానం ఆయుష్షును పెంచుతుందేమోకాని (యిప్పుడు) *చింత* ఆ మనిషి ఆయుష్షును తగ్గించివేస్తుంది. చింతించుట వ్యర్థము.

**ఫలించుటకు వ్యతిరేకం**

మరి యొక అడుగు ముందుకెళదాం: చింత కేవలం నిష్ఫలము మాత్రమే కాదు. యిది ఉత్పత్తికి – వ్యతిరేకం. యిది వ్యర్థమైనదే కాదు; ఇది హానికరం కూడాను. మయో క్లినిక్‌కి[20] చెందిన డా. ఛార్ల్స్ మయో ఈ విధంగా చెప్తున్నారు, "చింతించడం, ఆందోళన రక్త ప్రసరణను, హృదయాన్ని, కాలేయాన్ని, నాడీ ప్రదర్షను చివరికి ఆరోగ్యాన్ని బాధిస్తుంది. అధికంగా కష్టపడడం చేత ఏ వ్యక్తీ చనిపోయినట్లు నేను వినలేదు. కాని ఆందోళనతో చనిపోయన వారు నాకు తెలుసు."[21] ఎక్కువ కాలం జీవించిన వ్యక్తిని తన దీర్ఘాయుష్షుకు కారణం ఏమిటని అడుగగా, "నేను కష్టపడినప్పుడు, బాగా కష్టపడ్డాను. కూర్చున్నప్పుడు విశ్రాంతిగా కూర్చున్నాను. ఆందోళన కలిగినప్పుడు, నిద్రపోయాను" అని చెప్పాడు. హాయిగా నిద్రపోవడం వలన ఆయుష్షు పెరుగుతుంది కాని చింతించడంవలన కాదు.

## ముగింపు

మత్తయి 6:25–34 వాక్య భాగ అధ్యయనాన్ని తరువాత పాఠంలో ముగించుకుంటాము. ఈ సమయంలో చింతించడం గురించిన పాఠమును ముగించడంలో కొంత సంశయముగా ఉన్నాను. ఈ వాక్య భాగము మనలందరికీ వర్తిస్తుంది. యిందులో మనలను మనం (నేను కూడా) చూసుకుంటాము. అలాగే మనం ఎంతో చింతిస్తున్నాం. మనం చింతను ఏవిధంగా జయింపవచ్చునన్న విషయాన్ని తరువాతి పాఠములో మరింత విశదముగా నేర్చుకొనబోతున్నాం. ఆందోళనను జయంచడానికి మనలో మనం "నేను ఆందోళన పడుట లేదు? నేను ఆందోళన పడుట లేదు" అని అనుకున్నంత మాత్రాన సరిపోదు. చాలాకాలం క్రితం, డేల్ కార్నగీ వ్రాసిన ఆందోళన గురించిన పుస్తకం అధికంగా అమ్ముడవుతున్న పుస్తకాల లిస్టులో అండగా ఉండగా ఆయన పుస్తకంలోని ఒక మాట బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది:

ఆందోళన చెంద వద్దు అన్న క్రొత్త క్లబ్బులో నేను చేరాను;
యిప్పుడు నేను ఊపిరి బిగపడుతున్నాను,
నేను ఆందోళన చెందుతానేమోనని అధికంగా భయపడ్డాను,
ఎంతగా అంటే, చచ్చిపోయేంత వరకు.[22]

*మనం విశ్వాసంతో ఎదగడం* ద్వారా ఆందోళనను మనం జయింపవచ్చునని తరువాత పాఠములో నేర్చుకుంటాం. మత్తయి 6:25–34లో: "మంచి విషయాలనే ఆలోచించండి, మీరు చింతింపరు" అని యేసు స్వసహాయక సూత్రాన్ని అందించుటలేదు. "అలాగాక ప్రభువు దేవుని సహాయక సూత్రాన్ని" అందిస్తున్నారు. సహాయం మరియు నిరీక్షణ కొరకు మనం దేవునిపై ఆధారపడాలని ఆయన ఆశిస్తున్నాడు.[23] దేవుడు మిమ్ములను ప్రేమించే పరలోకపు తండ్రి అని ఆయన మిమ్ములను బలపరుస్తాడని, యికనూ మీరు విశ్వసించకున్నట్టయితే ఈ రోజే ఆయన్ను నమ్ముకొండి (మత్తయి 11:28–30; హెబ్రీయులకు 10:19, 20; 11:6; మార్కు 16:16).

---

సూచనలు

[1]D. Martyn Lloyd-Jones, *Studies in the Sermon on the Mount,* vol. 2 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 146. [2]Archibald Thomas Robertson, *Word Pictures in the New Testament,* vol. 1 (Nashville: Broadman Press, 1930), 57. [3]తమ పిల్లల కొరకు కొంత కూడబెట్టుట తల్లిదండ్రుల బాధ్యత అని 2 కొరింథీయులకు 12:14లో పౌలు తెలియజేస్తున్నాడు. [4]William Barclay, *The Gospel of Matthew,* vol. 1, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 258. [5]Robertson, 58. [6]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 89. [7]దీనికి సంబంధించిన ఇంగ్లీషు పదం సైకీకు ఎన్నో అర్థాలున్నాయి. యిందలో "ప్రాణం" ఒకటి కాని యిక్కడ యిది దేహమును సూచిస్తుంది. *బ్లెపో* (*blepo*) ("చూడు') అన్న పదమునకు ముందు *en* అన్న పదం కలిసింది. [9]Vine, 59 నుండి తీసుకోబడింది. [10]R. T. France, *The Gospel According to Matthew,* Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Inter-Varsity Press, 1985), 140 నుండి తీసుకోబడింది.

[11]పక్షులు తమ ఈకలను రాల్చివేస్తాయి – దీన్ని "మోల్ట్" అంటారు. [12]Burton Coffman, *Commentary on the Gospel of Matthew* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1968), 86-87. [13]Elizabeth Cheney, "Overheard in an Orchard"; quoted in John R. W. Stott, *The Message of the Sermon on the Mount,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 165. [14]*Manthano,* అన్న పదమునకు ముందు *kata* చేర్చబడింది. [15]Vine, 123. [16]సొలొమోను యొక్క వైభవం గురించి 1 రాజులు 10:1–29 చూడు. [17]J. W. McGarvey, *The New Testament Commentary*, vol. 1, *Matthew and Mark* (N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., 2006), 68. [18]Walter Bauer వ్రాసిన *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 4th ed., rev. and aug. సేకరించబడింది. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 345. [19]మీరున్న ప్రాంతలోనికి అనుగుణంగా దీన్ని అన్వయించండి. మీ ప్రాంతంలో ఆరోగ్యంగా ఉండాలని నిశ్చయించుకున్న వారిని మనసులో తెచ్చుకోండి. [20]మయో క్లినిక్ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాల. ఇది *Rochester, Minnesota; Jacksonville, Florida; and Phoenix, Arizona.*

[21]Eleanor L. Doan, comp., *The Speaker's Sourcebook* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 292. [22]Wayland F. Vaughan (http://cimmerii.org/thoughts_to_live_by/index.html; Internet; accessed 15 July 2008). [23]కాయ్ రోపర్ వ్రాసిన "How to Overcome Anxiety" అన్న సందేశం నుండి సేకరించబడినది. Trent church of Christ, Trent, Texas, 22 January 2006 చేయబడిన ప్రసంగం యిది.